epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 135 | శనివారం | 19.10.2024





## విద్యార్థులు కళల్లో రాణించాలి

### జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** విద్యతో పాటు కళలు కూడా ముఖ్యమే అని, విద్యార్థులు కళల్లో రాణించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏక శిలా ఉపాధ్యాయ విద్యా కళాశాలలో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమాన్ని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా డీఈవో రాముతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కళాఉత్సవ్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యతోపాటు సహ పాఠ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటేనే భవిష్యత్తులో అనేక రకాల అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ సూచించారు. ఇలాంటి కార్యక్రమల వల్ల విద్యార్థులలో స్టేజ్ భయం పోయి.. పోటీతత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువు తో పాటు కళ లల్లో రాణినించడం, కమ్యూనికేషన్ స్కిల్స్ ని పెంపొందించుకోవడం కూడా చాలా ముఖ్యమన్నారు. విద్యార్థి దశ చాలా ప్రాధాన్యతతో కూడుకున్నదని.. తమ కళలను, సృజనత్మకతను ప్రదర్శించేందుకు విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు మంచి వేదిక అని తెలిపారు. జిల్లా స్థాయి విజేతలు అయిన విద్యార్థులు.. రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్‌లో నవంబర్ 1, 2 తేదీల్లో జరిగే పోటీలలో పాల్గొంటారని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమం లో జిల్లా కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్, డీసీ ఈబీ కార్యదర్శి చంద్రభాను, న్యాయ నిర్ణేతలుగా మల్లికార్జున్, వీరంజని, డీసీఈబీ సహాయ కార్యదర్శి రామరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎంజేపీ స్కూల్‌లో అమానుషం

### మంత్రాల నెపంతో విద్యార్థిని పంపించిన ప్రిన్సిపాల్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం పెంబర్తి శివారులో ఉన్న బచ్చన్నపేట మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాలలో అమానుష ఘటన చోటు చేసుకుంది. మంత్రాలు చేస్తున్నాడనే నెపంతో పాఠశాల ప్రిన్సిపాల్ ఓ ఆరో తరగతి విద్యార్థిని స్కూల్ నుంచి ఇంటికి పంపించాడు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ములుగు మండలానికి చెందిన ఓ బాలుడు గత సంవత్సరం పెంబర్తి వద్ద ఉన్న బచ్చన్నపేట మహాత్మా జ్యోతిబాపూలే హాస్టల్‌లో 5వ తరగతిలో చేరాడు. ఈ సంవత్సరం ఆరో తరగతి చదువుతున్నాడు. దసరా సెలవుల కన్న ముందు విద్యార్థి తండ్రికి 'నీ కొడుకు మంత్రాలు చేసి పిల్లల్ని భయపెడుతున్నాడు.. టీసీ ఇస్తాం.. ఇంటికి తీసుకెళ్లండి..' అని ప్రిన్సిపాల్ చంద్రమౌళి ఫోన్ చేశారు. ఆరో తరగతి విద్యార్థికి మంత్రాల ఏంటి, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాల్సిన ఉపాధ్యాయులే ఇలా చేయడం బాధాకరమని విద్యార్థి తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. పేరెంట్స్ మీటింగ్‌లో హాస్టల్లోని అసౌకర్యాలపై తాను నిలదీసినందుకే తమ కుమారుడిని మంత్రాల నెపంతో ఇంటికి పంపించారని ఆరోపిస్తున్నారు. అయితే ఈ విషయంపై ప్రిన్సిపాల్ చంద్రమౌళి మాట్లాడుతూ విద్యార్థుల ఫిర్యాదుతో కౌన్సిలింగ్ ఇచ్చామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల పెంబర్తిలో పోలీసుల కళా జాత ఆధ్వర్యంలో ముఢనమ్మకాలు, మంత్రాలపై అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన వారంలోపే ఈ ఘటన చోటుచేసుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

ఎస్సీ, ఎస్టీ పెండింగ్ కేసులన్నీ **పరిష్కారం కావాలి** 2